

గౌరమ్మను బతుకమ్మగా కొలిచే సంప్రదాయం తెలంగాణ నేలది. పరమేశ్వరికి పూల మేడలు కట్టి ఆనందిస్తుంది ఇక్కడి మట్టి. అమ్మవారి ఆలయం ఉన్న ప్రతి ఊరూ ఈ సమయంలో వైభవానికి వేదికగా మారుతుంది. దుర్గగా, లక్ష్మిగా, సరస్వతిగా ఆమెను అర్చించి తరిస్తుంది. రోజుకో రూపంలో వెలిగిపోయే ఆ సిరుల తల్లికి విరులతోనూ అలంకారం చేస్తున్నారు. వీటిని చూస్తుంటే పుణ్యమంతా పువ్వులదేనేమో అనిపిస్తుంది.

# పూలల్లో మాతల్లి..!

అమ్మవారికి ఏ పువ్వు ఇష్టం... అన్న ప్రశ్న ఉండదు నవరాత్రి సందర్భంలో! పువ్వులన్నీ ఆమెవే... పూజలన్నీ ఆమెకే! సభక్తికంగా సమర్పించిన ప్రతి కుసుమమూ ఆమె ఆప్యాయతను అందుకుంటుంది. పొందికగా ఆమె సరసన చేరుతుంది. గౌరమ్మ కురులు... చంపక, అశోక, పున్నాగలాంటి పువ్వుల సువాసనలను విరాజిల్లుతుంటాయని చెబుతుంది లలితా సహస్రనామం. నిరంతరం పూలమాలలు ధరించడం ఆమెకు ఇష్టం. కదంబ వనవాసిని ఆమె. నిత్య సువాసినిని సువాసనలు వెదజల్లే పువ్వులతో అర్చించడం, అలంకరించడం అనాదిగా వస్తున్నదే. కానీ సర్వమంగళను సర్వం మంగళ ప్రదమైన పుష్పాలతో ముంచెత్తే అలంకారాలు ఇటీవల ఆకట్టుకుంటున్నాయి. పువ్వుల్లో గౌరి మొగ్గల్లో గౌరీ... పచ్చన్ని పాలవెల్లే గౌరమ్మ మీ ఇంటి కోడళ్లమే... అని బతుకమ్మ పాటల్లో పాడుకున్నట్టు... ఈ రూపంలో మనం పువ్వుల్లో గౌరమ్మను చూస్తున్నాం. పరాశక్తి రూపిణిని పరమానంద రూపిణిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం.

## పూల సింగిడి...

అమ్మ ఎంత అందంగా ఉంటుందో అలంకారమూ అంత







